క్లుప్తంగా

బ్రహ్మంగారి మఠానికి కొత్త బస్ సర్వీస్

మైదుకూరు : మైదుకూరు నుంచి జీవీ సత్రం మీదుగా పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠానికి కొత్త బస్సు సర్వీసును బుధవారం మైదుకూరు ఆర్టీసీ డిపో అధికారులు ప్రారంభించారు. ఈ బస్సు జీవీ సత్రం, ఎన్.ఎర్రబల్లె, గంగాయపల్లె, మాచుగారిపల్లె మీదుగా బ్రహ్మంగారి మఠానికి చేరుకుంటుందని వారు వివరించారు. ఆ ప్రాంత ప్రజల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సూచించడంతో ఈ బస్సు సర్వీసును ప్రారంభించినట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ఉల్లిరైతులను ఆదుకోవాలి

మైదుకూరు : క్వింటాల్ రూ.3 వేలు ధర నిర్ణయించి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని సీపీఐ అనుబంధ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ కోరారు. బుధవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాల చంద్రయ్య, కార్యవర్గ సభ్యుడు మోహన్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల మంజూరు

కలసపాడు : మండలానికి జూనియర్ కళాశాల మంజూరైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సీ మాలిని, ఎంఈఓలు మస్తాన్‌వలి, ప్రేమ్‌సాగర్‌లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 210 ఉన్నత పాఠశాలలను హైస్కూల్ ప్లస్‌గా మారుస్తూ జీఓ నెం – 14ను మంగళవారం విడుదల చేశారన్నారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని, మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడమైందన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కో – ఎడ్యుకేషన్ బాలబాలికలు చదువుకునేందుకు బైపీసీ, ఎంపీసీ కోర్సులను ప్రభుత్వం చేసినందన్నారు. 2024 – 25 విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలను మంజూరు చేసినందుకు ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓలు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

కట్టడాలకు పటిష్టమైనది భారతీ సిమెంట్



మాట్లాడుతున్న భారతీ సింమెంట్ ప్రతినిధులు

ఖాజీపేట : కట్టడాలకు అత్యుత్తమైన, నాణ్యమైన సిమెంట్ భారతీసిమెంట్ అని కంపెనీ జిల్లా టెక్నికల్ ఇంజనీర్ కె.నాగేంద్ర అన్నారు. ఖాజీపేట టౌన్‌లో సాయంత్ర తాపీమేస్త్రీలతో సిమెంట్ నాణ్యత, వినియోగంపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. మేస్త్రీలకు ఉచిత బీమా బాండ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సిమెంట్ రోబో టెక్నలజీతో తయారవుతుందన్నారు. ఇతర రకాల సింమెంట్ 5 గంటల్లో సెట్ అయితే భారతీ అల్ట్రాసిమెంట్ కేవలం 2 గంటల్లోనే సెట్ అవుతుందన్నారు. వర్షం పడే సూచనలు ఉన్న ఈ సిమెంట్ ఉపయోగించవచ్చునన్నారు. కార్యక్రమంలో సెల్స్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, డీలర వెంకటేశ్వర్‌రెడ్డి, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

బీసీలు రాజ్యాధికారం సాధించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : జనాభాలో సగ భాగం ఉన్న బీసీలు రాజ్యాధికారం సాధించాలని జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తమ పార్టీకి ఎన్నికల సంఘం సిలిండర్ గుర్తును కేటాయించిందని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రామదాసు, రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, బీసీ మహాసభ రాష్ట్ర కన్వీనర్ జి.నరసింహులు, హ్యాండ్‌లూమ్ సొసైటీ కార్యదర్శి గోవిందరాజులు, ఎస్సీ నాయకుడు ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక

ప్రొద్దుటూరు : స్థానిక ఎంపీడీఓ సభాభవనంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తాలూకా యూనిట్‌కు ఎన్నికలు జరిగాయి. ఒక్కో పోస్టుకు ఒక నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్‌గా ఆర్.కృష్ణకుమారి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్.స్వర్ణలత, జనరల్ సెక్రటరీగా టీఎస్‌వీ భాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా జి.వీరవరప్రసాద్, కోశాధికారిగా డీఎం విజయకుమార్, జిల్లా కౌన్సిలర్లుగా కె.శ్రీకాంత్ రాజు, కేఎం దస్తగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

భూమి పూజ

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లేపల్లె పంచాయతీలో రూ.9.50 కోట్లు నిధులతో నూతన బిటీ రోడ్లుకు బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి భూమి పూజచేసి మాట్లాడారు. మల్లేపల్లె దళితవాడ నుంచి చెంచయ్యగారిపల్లె, పాపిరెడ్డిపల్లె, పలుగురాళ్ళపల్లె, బొగ్గులవారి పల్లె గొడ్లవీడు, గొడుగునూరు వరుకు 17 కిలో మీటర్ల మేరకు తారు రోడ్డు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, పీఆర్ డీఈఈ మల్లేశ్వర్‌రెడ్డి, కంట్రాక్టర్ చెన్నారెడ్డి, ఉపసర్పంచ్‌లు సి.కొండారెడ్డి, దుగ్గిరెడ్డి, నాయకులు నాగిరెడ్డి పాల్గొన్నారు.

నిస్వార్థ సేవా సైనికులు ‘వలంటీర్లు’

బద్వేలు అర్బన్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్న నిస్వార్థ సేవా సైనికులు వలంటీర్లు అని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో బుధవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నేడు ఆ పరిస్థితి లేకుండా అర్హత ఉన్న లబ్ధిదారుల వద్దకే వలంటీర్లు వెళ్లి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందించడంలో వలంటీర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ లబ్ధిదారులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందజేస్తున్న వలంటీర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. అనంతరం సేవా రత్న కింద ఐదుగురు వలంటీర్లకు, సేవా మిత్ర కింద 108 మంది వలంటీర్లకు పురస్కారాలుతోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. తొలుత వలంటీర్ల సమక్షంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, ఎంపీపీ బిజివేముల రమణమ్మ, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బి.మఠంలో వలంటీర్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

వలంటీర్లు ప్రజాసేవకులు

బి.కోడూరు : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న వలంటీర్లు ప్రజాసేవకులు అని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బి.కోడూరు వెలుగు సభా భవనంలో ఎంపీడీఓ కె.భాస్కర్‌రావు ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సారథులు అని, వారి సేవల వలన అర్హులైన ప్రతిఒక్కరికి సకాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం సేవావజ్ర కింద ఒకరికి, సేవారత్న కింద ఐదుగురికి, సేవామిత్ర కింద 111 మంది వలంటీర్లకు పురస్కారాలను అందజేసి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిత్యరెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, జెడ్పీటీసీ దావీదు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు యోగానందరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తున్న వలంటీర్ల సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం బి.మఠంలోని విశ్వబ్రాహ్మణ అన్నసత్రంలో నిర్వహించిన వలంటీర్ల వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి నిరుపేదకు ఈ ఐదు ఏళ్లలో సంక్షేమ పథకాలు అందించిన వలంటీర్లకు గుర్తింపు వచ్చిందన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసి ఉంటే వైఎస్సార్ ప్రభుత్వంను మళ్లీ దీవించండి అనే వ్యక్తి దేశ చరిత్రలో మన ముఖ్యమంత్రే అన్నారు. బి.మఠం మండలంలో ఉన్న ప్రతి వలంటీర్ వారి కృషి పట్టుదలతో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ బి.మఠం మండలంలో 168 మంది వలంటీర్లు ఉన్నారన్నారు.



బి.కోడూరు: వలంటీర్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్లవీడు సుబ్రమణ్యం, సింగల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్‌లు, గ్రామ సచివాలయాల కన్వీనర్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని వివిధ గ్రామాలనుంచి వచ్చిన వలంటీర్లులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



కల్యాణోత్సవంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి

ప్రొద్దుటూరు : మండలంలోని తాళ్లమాపురం గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ అష్టమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ వేదికపై ఆశీనులను చేసి ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాచిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మాజీ సర్పంచ్ మాచిరెడ్డి చిన్న కొండారెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

బోధన మెరుగుపడాలి

బ్రహ్మంగారిమఠం : లర్నింగ్ ఇంప్రూమ్మెంట్ ప్రొగ్రాం(అభ్యసనాభివృద్ధి)లో భాగంగా బుధవారం మండలంలోని మల్లేపల్లె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు అనంతపురం, బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశీలకుల బృందం డైట్ ఫ్యాకల్టీ కె.రాజేంద్రప్రసాద్, గణితం పరిశీలకుడు నరసింహారెడ్డి, తెలుగు అబ్జర్వర్ నాగన్న, సోషల్ అబ్జర్వర్ బాబాసాహెబ్‌లు పరిశీలించారు.

సత్వర న్యాయమే లోక్ అదాలత్ లక్ష్యం

మైదుకూరు : కేసుల్లో ఉన్న ఇరువర్గాలకు రాజీమార్గంలో సత్వర న్యాయం అందించడమే జాతీయ లోక్ అదాలత్ లక్ష్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. మార్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై బుధవారం మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యే కేసుల సంఖ్యాపరంగా కాకుండా ఇరువర్గాలకు న్యాయం అందించాలన్న లక్ష్యంతో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు అధికారులు, రాజీ అయ్యే కేసుల్లో ఇరువర్గాలతో మాట్లాడి పరస్పర అంగీకారంతోనే లోక్ అదాలత్‌కు వచ్చేలా చూడాలన్నారు. కొన్ని ఐపీసీ సెక్షన్ల విషయంలో రాజీమార్గాలను సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులకు వివరించారు. సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించి రాజీ అయ్యే కేసుల్లో ఇరువర్గాలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. రాజీ అయ్యే కేసుల్లో ఇరువవర్గాలకు న్యాయస్థానం సహకారం అందిస్తుందని, ఇందుకోసం ప్రాసిక్యూషన్ వారు కూడా సహకరించాలని కోరారు. మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేందుకు పోలీసులు, న్యాయవాదులు సహకరించాలన్నారు. మైదుకూరు డీఎస్పీ ఎస్‌ఆర్ వంశీధర్‌గౌడ్ మాట్లాడుతూ తమ పరిధిలోని కేసుల్లో ఇరువర్గాలు రాజీఅయి లోక్ అదాలత్‌కు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వీరవరప్రసాద్, ఏపీపీ మహమ్మద్ షామీర్, ఏజీపీ జ్వాలా నరసింహ శర్మ, ప్యానల్ అడ్వకేట్స్ సోమేసుల శివ, నానుబాల శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు ఆర్.శ్రీనివాసులు, జేకే చారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్

వ్యక్తిగత దూషణలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు

ప్రొద్దుటూరు క్రైం : వ్యక్తిగత దూషణలతో ఏర్పాటు చేసే పోస్టర్లు, ఫ్లెక్సీలపై చర్యలు తీసుకుంటామని ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం డీఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పట్టణంలో ఎక్కడైనా పోస్టర్లు గానీ, ఫ్లెక్సీ బోర్డులు గానీ ఏర్పాటు చేయాలంటే మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకొని తర్వాత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా వాటిని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అలాగే మండల, పంచాయతీ పరిధిలో అయితే పంచాయతీ సెక్రటరీ లేదా ఎంపీడీఓ అనుమతి తీసుకోవాలన్నారు. సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో కూడా సమాచారం ఇవ్వాలన్నారు. అధికారుల అనుమతి లేకుండా పోస్టర్లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదని తెలిపారు. పోస్టర్లు, ఫ్లెక్సీ బోర్డుల్లో వ్యక్తిగత దూషణలకు పాల్పడవద్దని సూచించారు. కులాలను, మతాలను, వర్గాలను, పార్టీలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ఫ్లెక్సీలను వేయరాదని చెప్పారు. ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రొద్దుటూరులో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్



మాట్లాడుతున్న మైదుకూరు డీఎస్పీ వంశీధర్

అనుమతిలేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదు

మైదుకూరు : మైదుకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మున్సిపల్, పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మైదుకూరు డీఎస్పీ ఎస్‌ఆర్ వంశీధర్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం మైదుకూరులో ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్, ఆటో, కారు ర్యాలీలకు అనుమతి లేదని, ముందస్తు అనుమతితో సాధారణ నడక ర్యాలీలకు మాత్రమే నిబంధనల మేరకు అనుమతిస్తామన్నారు. అనుమతి పొందిన తేదీ, సమయం, రూట్‌లోనే ర్యాలీ నిర్వహించాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, లౌడ్ స్పీకర్‌లను సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఇతరులకు ఇబ్బంది లేకుండా వినియోగించుకోవాలని చెప్పారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. స్కూళ్లు, ప్రార్థనాస్థలాలు, ఆస్పత్రుల వద్ద ఎట్టి పరిస్థితుల్లో మైక్ లేదా లౌడ్ స్పీకర్‌ను వినియోగించకూడదన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ కోరారు.

ఐసీటీ అకాడమితో ఎస్‌ఆర్‌ఐటీఓ ఒప్పందం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో చెన్నైకి చెందిన ఐసీటీ అకాడమి ఏపీ రాష్ట్ర హెడ్ ఎస్.దినకర్ రెడ్డి ఒప్పందం చేసుకున్నట్లు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్యాకల్టీ డెవలప్‌మెంట్, ఎమర్జిన్ టెక్నాలజీస్, స్కిల్ డెవలప్‌మెంట్, యూత్ ఎంపవర్‌మెంట్, ఎంటర్‌ప్రెనర్‌షిప్ డెవలప్‌మెంట్, రీసర్చ్ అండ్ పబ్లికేషన్స్, ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటరాక్షన్, స్టూడెంట్ స్కిల్స్, ఫ్యూచర్ జనరేషన్, టీచర్స్, విద్యార్థులకు గ్లోబెల్ స్కిల్ డెవలప్‌మెంట్ వీటిని దృష్టిలో పెట్టుకుని ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్, కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర వై.సుబ్బారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.



ఒప్పందం చేసుకుంటున్న ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి, ఐసీటీ ఏపీ స్టేట్ హెడ్ దినకర్ రెడ్డి

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ గాంధీ పార్కులో ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాహితీవేత్తలు కొత్తపల్లి శీను, కాశీవరపు వెంకటసుబ్బయ్య, రాజా, పాములేటి, కాలే దేవానంద్, సుబ్బారావు, బాలగంగాధర్ పాల్గొన్నారు.



తెలుగుతల్లి విగ్రహం వద్ద సాహితీవేత్తలు

పరామర్శ

చాపాడు : మండలంలోని పెద్దగురువళూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పాలగిరి బాల వేమారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ క్రమంలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పెద్ద గురువళూరు గ్రామానికి వెళ్లి బాల వేమారెడ్డిని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక వైఎంఆర్ కాలనీ, టీబీ కాంప్లెక్స్ సర్కిల్, పాతబస్టాండ్ ప్రాంతాల్లో ఎయిడ్స్‌పై చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఈఆర్‌డీఎస్ ప్రాజెక్టు మేనేజర్ పి.సురేష్ కుమార్, పుల్లయ్య, ఐసీటీసీ కౌన్సిలర్ బాలగంగిరెడ్డి మాట్లాడుతూ కళాకారుల ద్వారా రెండు రోజులుగా హెచ్‌ఐవీ, ఎయిడ్స్, టీబీల గురించి వీధి నాటకాల రూపంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. జయశంకర్ కళాబృందం హెచ్‌ఐవీ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, హెచ్‌ఐవీ ఉన్న గర్భిణీ పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వీధి నాటక రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌సీ కౌన్సిలర్ శ్రీరాములు, ఏఆర్‌టీ కౌన్సిలర్ రేవతి కుమార్, వినయ్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్స్ బాషా, గోవింద రెడ్డి, టీబీ సూపర్‌వైజర్ ప్రసాద్, సీఈఆర్‌డీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే విజయం తథ్యం

చాపాడు : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే అనుకున్న విజయం లభిస్తుందని సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ అంబరం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో బుధవారం స్పెషలాఫీసర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఫేర్వేల్ డే వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎస్ఎస్ఏ పీఓ మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు సంసిద్ధమవ్వాలన్నారు. అత్యధిక మార్కులు కావాలనే ఉద్దేశ్యంతో చదుకుని ఒత్తిడికి గురికావొద్దన్నారు. ఉపాధ్యాయుల సూచనల మేరకు ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా ఇష్టంతో చదుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించి ఉన్నతమైన చదువులు చదువుకుని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలలు, గురుకులాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్ని రకాలైన వసతులతో పాటు నాణ్యమైన ఫుడ్ అందిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పీఓ ప్రభాకర్‌రెడ్డి, పాఠశాలకు పలు రకాలైన సౌకర్యాలు కల్పిస్తున్న దాత స్థానిక గ్రామ నాయకులు ప్రసాద్‌రెడ్డి(శివారెడ్డి) దంపతలను ఘనంగా సన్మానించారు. ఇదే క్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



కస్తూర్బా ఫేర్వేల్ డే వేడుకలో మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ పీఓ ప్రభాకర్‌రెడ్డి

విజయవాడ కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డితోపాటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన 26 మంది ముఖ్య నాయకులు బుధవారం విజయవాడలోని స్పెషల్ కోర్టు ఆఫ్ ఎంపీ, ఎమ్మెల్యేస్‌లో హాజరయ్యారు. ప్రొద్దుటూరులోని పాత బస్టాండ్‌ను తొలగించిన సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డితోపాటు మరి కొంత మంది ముఖ్య నాయకులు అడ్డుకుని ధర్నా చేశారు. పాత బస్టాండ్ వ్యాపారులకు అండగా నిలిచారు. ఈ సంఘటనపై మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు చర్యలను వ్యతిరేకించారు. దీనిపై త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 206/18 కేసు నమోదైంది. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఉద్దేశ పూర్వకంగా అప్పట్లో తమపై కేసు నమోదు చేయించారని ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి ‘డీసీ’ విశేష కృషి



బద్వేలు అర్బన్: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కలసపాడు: కేక్ కట్ చేస్తున్న ఆదిత్యరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు



పోరుమామిళ్ల: ఎమ్మెల్సీ బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్, ఎంపీపీ

బద్వేలు అర్బన్ : ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక మైదుకూరు రోడ్డులో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ కార్యాలయ ఆవరణలో, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఐలమ్మ కాలనీలో కేక్ కట్ చేసి గోవిందరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం, నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న నాయకుడు డీసీ గోవిందరెడ్డి అని అన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్‌లైస్, ఏపీఐఐసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఈగ పద్మావతి, శివయ్య, చెన్నకృష్ణారెడ్డి, చెన్నయ్య, నాగేశ్వర్‌రావు, వీరనారాయణరెడ్డి, రమేష్‌బాబు, మౌలాలి, రెడ్డెయ్య, రామచంద్రారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

కలసపాడులో..

కలసపాడు : వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పుట్టినరోజు వేడుకలు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి చేతులమీదుగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, నారాయణ యాదవ్, సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, దేవసాని శ్రీనివాసులరెడ్డి, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, పులి వీరారెడ్డి, రాంబాబు, సింగారయ్య, సురేష్‌యాదవ్, గురప్ప, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో..

పోరుమామిళ్ల : మండల కేంద్రంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా చేశారు. ఎమ్మెల్సీ ఊర్లో లేకపోయినా ఆయన పుట్టినరోజు వేడుకలో నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, యువనాయకులు డీసీ ఆదిత్యారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాషా, మాజీ జెడ్పీటీసీ చౌదరి రామక్రిష్టారెడ్డి, ఎంపీటీసీ ఇస్సాక్, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, విద్యార్థి విభాగం నాయకుడు సాయినారాయణరెడ్డి, ఓబయ్య తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి తినిపించుకున్నారు.